విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 18, జనవరి 2025

రక్తదాన శిభిరాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - బనగానపల్లె : రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయవలసిందిగా మంత్రి క్యాంపు కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. టీడీపీ పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతిని పురస్కరించుకొని ఉదయం 10 గంటలకు బనగానపల్లె పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర రోడ్లు భవనములు పెట్టుబడులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాని నియోజకవర్గంలోని టీడీపీ ,జనసేన, నాయకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అరటి ధర అదరహో..

-4నెలల నుండి నిలకడగా ధరలు..
-పంట రెండవ కటింగ్ ప్రారంభం..

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : అరటి పంట ధరలు అన్నదాతను ఊరిస్తున్నాయి. గత కొన్ని నెలలుగా మార్కెట్‌లో నిలకడగా ధర పలుకుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారస్తులే అరటి కోసం రైతన్నలు సాగుచేసిన తోటల వైపు వస్తుండడంతో ధరకు డోకా ఉండదని భావిస్తున్నారు. ఏపంటైన సాగు చేసేటప్పుడు మండే ధరలు తీరా దిగుబడి వచ్చేటప్పుడు నేల చూపు చూస్తుండడంతో నష్టాల బారిన పడుతున్నారు. అరటి రైతుల పరిస్థితి కూడా ఈ కోవలోనే ఉండేది. విపరీతంగా అరటి సాగు పెట్టుబడులు పెరగడంతో గిట్టుబాటు కాని పరిస్థితి ఉండేది. పంట రెండో కటింగ్ (కోత) టన్ను ధర రు14-17వేల మధ్య పలుకుతుండగా, పంట మొదటి కటింగ్ మాత్రం రు 24-25వేల మధ్య ప్రస్తుతం పలుకుతున్నది. ఈదర కొంతకాలంగా మార్కెట్ లో నిలకడగా ఉండడంతో తమ కష్టాలు గట్టెకుతాయని భావిస్తున్నారు. మండలంలోని మదనంతపురం, అబ్దుల్లాపురం, కోరుమాను పల్లి, ఎస్.చెన్నంపల్లి గ్రామాల పరిధిలో దాదాపు 1000 ఎకరాలకు పైగా అరటిపంటను రైతన్నలు సాగు చేశారు.సాగులో మొదటి,రెండవ పంటలు ఉన్నాయి. అరటి సాగు కోసం పిలకలు, ఎరువులు, భూమి చదును,కూలీలు,డ్రిప్ పైపులు తదితర వాటికోసం దాదాపు ఎకరాకు రెండు లక్షల వరకు ఖర్చవుతుంది. రెండవ పంటకు మాత్రం అవే అరటి మొక్కలు ఉండడంతో ఎరువులు కూలీల ఖర్చులు మాత్రం పెట్టవలసి ఉంటుంది. అరటికి తగిన ధర ఉంటే మాత్రం రైతన్నలకు కొంత మేర మిగులు ఉంటుంది కానీ లేదంటే భారీగా నష్టపోవాల్సి వస్తుంది. మొదటి కటింగ్ ప్రారంభం కావడానికి ఇంకా నెల రోజుల పైగానే పట్టే అవకాశం ఉంది. పంట రెండో కటింగ్ మాత్రం వస్తుండడం, ధర కూడా పర్వాలేదనిపిస్తుండడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వరుసగా నష్టాలను మూటకట్టుకుంటున్న అరటి రైతులకు ప్రస్తుతం ఉన్న ధరలు మాత్రం ఊరిస్తున్నాయి.

అక్రమ భూమి కాదు..వ్యవసాయ భూమి

విశాలాంధ్ర - డోన్ రూరల్ : మండలంలోని వెంకట్నాంపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 102 భూమిపై కొంతమంది సరైన అవగాహన లేక మాట్లాడుతున్నారని గ్రామ సర్పంచ్ శేఖర్ నాయుడు అన్నారు. స్థానిక సర్పంచ్ సొంత కార్యాలయం నుందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శేఖర్ నాయుడు మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా నివాసముంటున్న బొజ్జన్న కుమారులు గంగాధరగౌడ్, రాధలకు విక్రయ అగ్రిమెంట్ జరిగిందని అయితే వారు నిభందనల ప్రకారం వాయిదా సొమ్ము చెల్లించలేక పోవడం వల్ల అమ్మిన భూమిని తిరిగి రాధ,గంగాధర్ గౌడ్ లు తమ ఇష్ట పూర్వకంగా స్వంత దారులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఎవరికి సమస్య వచ్చినా ఆ సమస్యను గ్రామ సర్పంచ్‌గా పరిష్కర దిశగా కృషి చేస్తానని ఆయన చెప్పారు. తలారి విజయుడు, తలారి చిన్న మాదన్న, నాగముని నాయుడు, బలరాముడు మాట్లాడుతూ ఈ భూమి మా పూర్వీకుల కాలం నుండి మా అధీనంలోనే ఉందని ఈ భూములకు సంబంధించిన అన్ని రకాల పన్నులు కూడా చెల్లి స్తున్నామని అన్నారు.

నిరక్షరాస్యుల్లో అక్షర వెలుగులు నింపండి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నిరక్షరాస్యత గల మహిళలను గుర్తించి వారికి విద్యా బోధన ద్వారా అక్షర వెలుగులు నింపాలని ఎంపీడీఓ సి.శివమల్లేశ్వరప్ప పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఎపిఎం రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన ఉల్లాస్ ప్రోగ్రాం వయోజన విద్యపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వయోజన విద్య జిల్లా అధికారి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉల్లాస్ ప్రోగ్రాంలో భాగంగా వాలంటీర్లు 15 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు మహిళలను గుర్తించి 10 మందికి ఒక స్వచ్ఛంద వాలంటరీ వయోజన విద్యను అందించాలని ఎంపిడిఓ సూచించారు. మండల స్థాయిలో ఎంపీడీఓ సి.శివ మల్లేశ్వరప్ప చైర్మన్‌గా వ్యవహరిస్తారని డిడి చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 112 మంది వాలంటీర్లకు గాను 104 మంది వయోజన విద్యా వాలంటీర్లు హాజరు కావడం జరిగినదన్నారు. వెలుగు సీసీలు సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణా నదిలో బోట్లు నడిపితే చర్యలు : సీఐ

విశాలాంధ్ర - కొత్తపల్లి : సింగోటం జాతర సందర్భంగా మరబోట్ల నిర్వాహకులు కృష్ణ నదిలో బోట్లు నడిపితే చర్యలు తప్పవని ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కొత్తపల్లి మండలంలోని సిద్దేశ్వరం వద్ద ఉన్న ఘాటును ఆయన పరిశీలించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సింగోటం జాతర సందర్భంగా కృష్ణా నదిలో బోట్ల ద్వారా ప్రయాణికులను తరలిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సింగోటం జాతరకు వెళ్లే ప్రయాణికులు బస్సులలో వెళ్లాలి అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు వచ్చేదాకా బోట్ల నిర్వాహకులు కృష్ణా నదిలో బోటు తిప్పరాదు అన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలతో పాటు అలాంటి వ్యక్తుల బోట్లు సీజ్ చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. సిద్దేశ్వరం ఘాటు వద్ద విధులు నిర్వహిస్తున్న పలు శాఖల అధికారులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సీఐ వెంట పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

దేశ బాషలందు తెలుగు లెస్స అన్న ఆంధ్ర భోజుడు

విశాలాంధ్ర - వెలుగోడు : దేశ బాష లందు తెలుగు లెస్స అని ఆనాడే తెలుగు పై మక్కువ చూపిన ఆంధ్ర బోజుడు, యదుకుల భూషణుడు, విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీకృష్ణ దేవరాయలు అని యాదవ సంఘము నాయకులు అన్నారు. శ్రీకృష్ణ దేవరాయలు 554 జయంతిని అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో వెలుగోడు లోని సంఘము కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రఘు రాముడు యాదవ్, మండల కన్వీనర్ నాగేశ్వర రావు యాదవ్, ఎల్లయ్య యాదవ్, కే.సి. స్వామి యాదవ్, నాగేష్ యాదవ్, లోకేష్ యాదవ్, ఈశ్వరయ్య యాదవ్, రాఘవేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతా నియమాలు పాటించండి

విశాలాంధ్ర - చాగలమర్రి : వాహనదారులు రహదారి భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలని ఆళ్ళగడ్డ డిఎస్పి రవికుమార్ తెలిపారు. శుక్రవారం చాగలమర్రిలోని టోల్‌ప్లాజా వద్ద 36వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా ప్రాజెక్ట్ హెడ్ మదన్‌మోహన్,సీనియర్ మేనేజర్ అరుణ్‌రాజ్,సీనియర్ సేఫ్టీ మేనేజర్ ఖాదర్ వలి ఆధ్వర్యంలో కర్నూలు అమీలియా వైద్యశాల ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి రవికుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,హెల్మెట్ లేకుండా చోదన చేయకూడదని, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు వాడాలని కోరారు.అనంతరం అమిలియో వైద్యులు జనరల్ పిజీషియన్ డాక్టర్ ప్రసన్న,కంటి వైద్యులు రమాదేవి ప్రజలకు ఈసీజీ,టూడీ ఎకో,తదితర వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేసారు. కార్యక్రమంలో చెప్పారు. ఇన్‌చార్జ్ ఎస్ఐ హరిప్రసాద్, టోల్‌ప్లాజా ఆర్ఓఎం నరీశ్వర్ రెడ్డి, ప్లాజా మేనేజర్ ప్రదీప్‌మాలిక్, రూట్‌కు తుబుద్దీన్‌బాషా, ఇన్‌చార్జ్ పారామెడిక్ అబ్దుల్ కలాం,వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆటో, మోటార్ సైకిల్ ఢీ.. ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని చిన్న కమ్మలూరు మెట్ట వద్ద శుక్రవారం ఆటో మోటార్ సైకిల్ డి కొన్న సంఘటనలో ఇద్దరికీ తీవ్ర రక్త గాయాలు కాగా మరొకరికి స్వల్ప గాయాలు కావడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు రుద్రవరం లోని పడమటి వీధిలో నివాసముంటున్న హుస్సేన్ వలి ,సోఫియా దంపతులిద్దరూ మోటార్ సైకిల్ పై గాజులపల్లికి వెళుతుండగా గోవింద పల్లె నుండి రుద్రవరానికి వస్తున్న ఆటో చిన్న కంబలూరు మెట్ట వద్దకు రాగానే రెండు వాహనాలు ఢీకొనడం జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ పై వెళుతున్న భార్యాభర్తలిద్దరికీ తీవ్ర రక్త గాయాలు కాగా ఆటోలో వస్తున్న వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయని వారు తెలిపారు.

నాటుసారా స్వాధీనం

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె పట్టణం నందు చిన్న ఈరన్న వద్ద 10లీ నాటు సారా ,పశుపుల తాండ నుండి శక్రి బాయి వద్ద సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం రిమాండ్‌కు పంపించినట్లు ఎక్సైంజ్ సిఐ వర్ధన దేవి తెలిపారు.

టీడీపీ వర్గీయులు అడ్డుకోవడం సరికాదు

వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లా సహకార పాల ఉత్పత్తి సంస్థ డైరెక్టర్ల ఎన్నికల ప్రక్రియను అధికార టీడీపీ వారు పెద్ద ఎత్తున అప్రజాస్వామ్యంగా, దౌర్జన్యంగా నామినేషన్లను వేయకుండా అడ్డుకోవడం సరికాదని నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల విజయ పాల డైయిరీకి సంబంధించి ఖాళీగా ఉన్న మూడు డైరెక్టర్ల పదవులకు ఎన్నికలను నిర్వహించేందుకు నామినేషన్లను కోరడం జరిగింది. ఈ నేపథ్యంలో నామినేషన్లను వేసేందుకు వచ్చిన పాల సొసైటీ అధ్యక్షులను టీడీపీ వర్గీయులు అడ్డుకోవడం జరిగింది. పోలీసులు ఈ పరిస్థితిని నియంత్రించలేమని ఎన్నికల అధికారి పాల డైయిరీ మేనేజింగ్ డైరెక్టర్ కు తెలియజేయడంతో ఎండీ ఈ ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఎన్నికల వాయిదాపై మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, గంగుల ప్రభాకర్రెడ్డి, విజయసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ రెడ్డి స్థానిక ఉదయానంద రెసిడెన్సి నందు మీడియా సమావేశం నిర్వహించి పరిస్థితిని వివరించారు. పథకం ప్రకారమే ఎన్నికలను వాయిదా వేశారని దీని వెనుక ఎవరి హస్తం ఉందని ప్రశ్నించారు. వాయిదా వేసిన ఎన్నికలను సజావుగా ప్రశాంత వాతావరణంలో అధికారులు, పోలీసులు జరిపించాలని కోరారు.

విజయ డైరీ వద్ద ఉద్రిక్తత

- విజయ పాల డైరీలో ముగ్గురు డైరెక్టర్లకు ఎన్నికల నామినేషన్
- సక్రమంగా నామినేషన్ జరపట్లేదంటూ నిరసన తెలుపిన భూమా అఖిలప్రియ వర్గం
- వాయిదా పడ్డ నామినేషన్ ప్రక్రియ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : విజయ డైరీ వద్ద ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. నామినేషన్ల ప్రక్రియ సరిగా జరగడం లేదంటూ భూమా అఖిలప్రియ వర్గం నిరసన చేపట్టింది. ఈ నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ ఉత్కంఠంగా మారింది. నిరసన తెలుపుతున్న భూమా అనుచరులు గేట్లు తెరుచుకుని లోపలికి రావటానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. విజయ పాల డైరీ వద్ద ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. విజయ పాల డైరీలో ఖాళీ అయిన మూడు డైరెక్టర్ల పదవులకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో శుక్రవారం నామినేషన్ల స్వీకరణ జరుగుతోంది. ఈ క్రమంలో డైరీలో నామినేషన్ ప్రక్రియ సక్రమంగా జరపట్లేదని ఆళ్ళగడ్డ టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ వర్గం నిరసన చేపట్టింది. పాలకవర్గం భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిని సొసైటి అధ్యక్షుడిగా అనర్హత వేటు వేసింది. దీంతో న్యాయం కోసం ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ ఉత్కంఠంగా మారింది. కాగా డైరీ నామినేషన్ల నేపథ్యంలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. నిరసన తెలుపుతున్న భూమా అనుచరులను గేట్లు తెరుచుకుని లోపలికి రావటానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. డెయిరీ వద్దకు ఇతరులు వచ్చేందుకు అనుమతి లేదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరోవైపులా ఆర్డర్ సమస్యతో విజయ డెయిరీ నామినేషన్ల ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ఆ సంస్థ యాజమాన్యం ప్రకటించింది. నామినేషన్ల తేదీలను త్వరలో ప్రకటిస్తామని స్పష్టంచేసింది. కాగా డెయిరీ సొసైటీ అధ్యక్షుడిగా ఉన్న భూమా విఖ్యాత్ రెడ్డిని ఇటీవల పాలకవర్గం తొలగించింది. అంతేకాదు సస్పెన్షన్ వేటు కూడా వేసింది. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. పాలక వర్గం విధించిన అనర్హత వేటును సస్పెండ్ చేయాలని కోరారు. దీంతో నంద్యాలలో ఆ రోజు నుంచి డెయిరీ పాలక వర్గం వర్సెస్ భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిగా పరిస్థితి మారిపోయింది.

ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈనెల 18వ తేదీన జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ - దివాస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వెల్లడించారు. ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను అన్ని నివాసిత ప్రాంతాలు, గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆస్పత్రులు, బస్టాపులు, రైల్వేస్టేషన్లు, పరిశ్రమలు తదితర ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంకితభావంతో భాగ్యస్వాములు కావాలన్నారు. ఇందులో భాగంగానే శనివారం పరిసరాల పరిశుభ్రతపై ప్రజలను భాగస్వాములను చేస్తూ నంద్యాల పట్టణం మున్సిపల్ కార్యాలయం నుండి భారీ ర్యాలీని ప్రారంభించడంతో పాటు ఆర్టీసీ బస్టాండ్‌లో స్వచ్ఛత కార్యక్రమంలో తాను పాల్గొంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టి చెత్తాచెదారం తొలగించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

పింఛన్ లబ్ధిదారులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : పట్టణంలోని పలు గ్రామాలలో 15వేల రూపాయలు పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారులకు అనంతపురం ఆర్థోపెక్ డాక్టర్ల ఎల్లోజి, డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో పెన్షన్ దారులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఎంపీడీవో వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని పలుగ్రామాలలో 15000 పెన్షన్ తీసుకున్న లబ్ధిదారులను ప్రభుత్వ వైద్యులు గ్రామాలలోకి వెళ్లి వారికి పరీక్షలు నిర్వహించి నివేదిక తయారు చేసినట్లు ఎంపీడీవో వరప్రసాద్ తెలిపారు.

పేదల స్థలం కబ్జా

-మా స్థలం మాకు ఇప్పించండి అంటూ మొరపెట్టుకుంటున్న మహిళలు
-రోడ్డున పడ్డ బాధిత కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర - నందికొట్కూరు : పొట్టకూటి కోసం బ్రతుకు తెరువు కోసం ఇతర జిల్లాలకు వలస వెళ్లిన శ్రమజీవుల స్థలాన్ని ఇండియా ప్రజాబంధు పార్టీ నాయకుడు పల్లె నాగరాజు కబ్జా చేసి బాధితులను రోడ్డుపాలు చేసిన వైనం నందికొట్కూరులోనే మారుతి నగర్‌లో వెలుగు చూసింది. ఈ సంఘటనపై బాధితులు మారుతి నగర్ కాలనీవాసులు తెలిపిన వివరాల మేరకు నందికొట్కూరు పట్టణంలో మారుతి నగర్ సర్వే777,778, కొన్ని సర్వే నంబర్లలో 2020లో 34 మంది దళిత మాల సామాజిక వర్గానికి చెందిన వారికి అప్పటి తహశీల్దారు ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. ఇందులో భాగంగానే శెట్టి జయమ్మ వైఫ్ ఆఫ్ నాగన్న వారి కుటుంబ సభ్యులకు ప్లాట్ నెంబర్ 832 స్థలం కేటాయించారు. అయితే వారి ఆర్థిక పరిస్థితి కారణంగా గుంటూరు, తదితర జిల్లాలకు పొట్టకూటి కోసం ఎండుమిర్చి వలస వెళ్లారు. ఇదే అలసగా భావించిన ప్రజాబంధు పార్టీ నాయకుడు పల్లె నాగరాజ పేదల ఇంటి స్థలంపై కన్నేశాడు. క్రిస్టియన్ ప్రార్థన మందిరం పేరుతో సాకుగా చూపి స్థలాన్ని కబ్జా చేసినట్లు బాధితుల ఆరోపిస్తున్నారు. తములేని సమయంలో రేకుల షెడ్డు అక్రమంగా ఏర్పాటు చేసుకొని 2023 లో రోడ్డుపాలు చేశాడని కన్నీటి పర్వతమయ్యారు. ఇది ఏమిటని ప్రశ్నించిన కాలనీవాసులైన సగ్గేలా విజ్జి, సల్వాదీ రమేష్, మరో ఇద్దరిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కరపత్రాన్ని ముద్రించడంపై తమను బెదిరిస్తూ బ్లాక్మెయిల్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి అతనిపై, విచారించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు సుజిత, అనురాధ, మానస,కవిత, వెంకటేశ్వర్లు, శ్రీను, పుల్లన్న, రమణయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

రైతులకు గోకులం షెడ్ల ద్వారా ఎంతో ప్రయోజనం

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల,పశువుల అభివృద్ధి కోసం చేపట్టిన గోకులం షెడ్లతో వాటి వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం ఉందని నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్చార్జి మాండ్రా శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య తెలిపారు. శుక్రవారం మండలంలోని పారమంచాల గ్రామంలో రెండు లక్షల 30 వేల రూపాయలతో చేపట్టిన గోకులం షెడ్డును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పశువుల అభివృద్ధి కోసం రైతులకు సబ్సిడీ కింద గోకులం షెడ్డును అదేవిధంగా పశుగ్రాసాన్ని కూడా అందిస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మందడి వెంకటరమణారెడ్డి, గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం, శివరామిరెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, క్లస్టర్ కోఆర్డినేటర్ గిరీశ్వర్ రెడ్డి, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, దేవ సహాయం, పరమేశ్వర్ రెడ్డి, హరి సర్వోత్తమ రెడ్డి,ఎంపీడీవో గోపికృష్ణ, ఏపీవో గౌరీ భాయ్, వెటర్నరీ డాక్టర్ రామాంజి నాయక్, డిప్యూటీ తహసిల్దార్ నాగన్న, టెక్నికల్ అసిస్టెంట్లు ఇశ్రాయేలు, శివపార్వతి, వెంకటేశ్వరమ్మ,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్.కృష్ణాపురం చేరుకున్న అహోబిలేసుని ఉత్సవ పల్లకి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అహోబిల లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవ పల్లకి విశేషంగా పూజలు అందుకుంది. పారువేట ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం బాచేపల్లె గ్రామం నుండి కొండంపల్లె గ్రామానికి చేరుకుంది. అక్కడ ప్రజల నుండి విశేషంగా పూజలు అందుకున్న అనంతరం సాయంత్రం పల్లకి ఆర్ .కృష్ణాపురం గ్రామం చేరుకుంది. గ్రామ శివారులకు చేరుకోగానే గ్రామ పెద్దలు, గ్రామాధికారులు మేళతాళాలతో స్వాగతం పలికారు. గ్రామంలోకి చేరుకోగానే స్వామివారు ఆయా తెలుపులపై ఆశీనులై భక్తుల నుండి పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా పల్లకిలో కొలువుదీరిన జ్వాల నరసింహ స్వామి, ప్రహ్లాద వరద స్వామి లను దర్శించుకుని పూజలు చేశారు. గ్రామంలో తిరుణాల వాతావరణం నెలకొంది. అహోబిలేశుని ఉత్సవ పల్లకికి ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై హరి ప్రసాద్ తమ సిబ్బందితో కలిసి పూజలు నిర్వహించారు.

స్వర్ణకారుల సంక్షేమమే ధ్యేయం

విశాలాంధ్ర - చాగలమర్రి : స్వర్ణకారుల సంక్షేమమే తమ ధ్యేయమని స్వర్ణకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి వేణుమాధవ్ తెలిపారు. చాగలమర్రి పట్టణంలోని చిన్నమకానం వీధిలో గల చక్రం కాంప్లెక్సులో స్వర్ణకారుల సంక్షేమ సంఘం కార్యాలయాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణకారుల కోసం చాగలమర్రిలో స్వంత భవన నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో స్వర్ణకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటయ్య, ఖలీమ్, హలిముల్లా, మండల స్వర్ణకారుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు హుసేన్ పీర్, అధ్యక్షుడు డి.గౌస్‌భాష, ఉపాధ్యక్షులు హాజీ మహబూబ్ భాష, ప్రధాన కార్యదర్శి ఎస్.గౌస్ భాష,కోశాధికారి సాధక్ వలి,వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ముల్లా దాదాపీర్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సాగు చేసిన పంటకు నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో రబీ పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ ఆన్లైన్‌లో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడి పంట నష్టం జరిగితే పరిహారం అందించేందుకు ఈ క్రాప్ బుకింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులకు సూచించారు. ఆయా గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలు ఇన్చార్జి ద్వారా ఈ క్రాప్ బుకింగ్ జరుగుతున్నదని సున్నా వడ్డీ,ఇన్పుట్ సబ్సిడీ, మద్దతు ధర, వంటి రాయితీలు సైతం లభించాలంటే సాగు చేసిన ప్రతి పంటను ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు, ఆర్.బి.కె రైతు సేవ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీని కలిసిన ఫెన్సింగ్ టీం సభ్యులు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆల్ ఇండియా పోలీస్ మీట్ 2025 మార్చి 2వ తేదీ నుండి 06వరకు పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్‌లో జరగనున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ డిపార్ట్మెంట్ తరపున ఫెన్సింగ్ విభాగానికి సంబంధించి వివిధ జిల్లాల నుండి 12 మంది సభ్యులను ఎంపిక చేశారు. సదరు సభ్యులు నేటి నుండి 40 రోజుల పాటు నంద్యాల జిల్లా కేంద్రం పద్మావతి నగర్ నందు గల ఇండోర్ స్టేడియం నందు శిక్షణ తీసుకోవడం జరగనుంది. వీరికి రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థకు చెందిన ఫెన్సింగ్ కోచ్ లక్ష్మణ్ శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి ఫెన్సింగ్ కు శిక్షణ తరగతులకు వచ్చిన పోలీస్ సిబ్బంది నంద్యాల జిల్లా ఎస్పీ ఆధిరాజ్ సింగ్ రాణాను నేడు జిల్లా పోలీస్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సందర్భంగా శిక్షణ తరగతులకు వచ్చిన సిబ్బందితో మాట్లాడుతూ ఫెన్సింగ్ విభాగానికి సంబంధించి శిక్షణ తరగతులలో మంచి మెలకువలు నేర్చుకొని జలంధర్ లో జరగనున్న ఫెన్సింగ్ ఛాంపియన్షిప్ నందు మంచి ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ పోలీస్ డిపార్ట్మెంట్‌కు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు.

అసూయ ద్వేషాలతోనే హత్యాయత్నం

విశాలాంధ్ర - డోన్ రూరల్ : అసూయా ద్వేషాలతోనే టిడిపి నేత, మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికె హరి కిషన్‌పై హత్యాయత్నం జరిగిందని డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. రాజకీయాలలో చురుగ్గా పాల్గొనడం, ప్రజలలో మమేకమవడం వల్ల మంచి పేరు వస్తుందని అసూయతో చంపాలని పథకం ప్రకారం రచించారు. ఇందులో ముఖ్యంగా షేక్ మహ్మద్ రఫీ, గొల్ల సోమేష్ యాదవ్, గొల్ల శేఖర్ యాదవ్ తదితరులు ఉన్నారని అన్నారు. నెహ్రూ నగర్‌లోని సోమేశ్ యాదవ్ సోదరుడు శేఖర్ యాదవ్ సంబంధించి ఇంటి అక్రమ కట్టడంపై మున్సిపల్ వారు చరవాణి ద్వారా హెచ్చరించడంతో దీని వెనుక మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్ ప్రమేయం ఉందన్న అపోహతో ఎలాగైనా అతన్ని అంతమొందించాలని ఈనెల ఆరవ తేదీ పథకం ప్రకారం కారుతో (ఏపి10 ఏ ఎస్ 4779) ఢీ కొట్టడం జరిగిందని డి.ఎస్.పి శ్రీనివాసులు తెలిపారు. సీఐలు ఇంతియాజ్ భాష,రాకేష్,టౌన్ ఎస్ఐలు శరత్ కుమార్ రెడ్డి,నరేంద్ర,నాగరాజు,ఏఎస్ఐ భాస్కర్ పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణానది ఒడ్డున పోలీసుల ప్రహరా

విశాలాంధ్ర- నందికొట్కూరు : నియోజవర్గ పరిధిలోని పగిడ్యాల మండలం నెహ్రూ నగర్ గ్రామ సమీపంలోని ఉరవ కొండ ఘాటు వద్ద పోలీసులు ప్రహర ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవ వేడుక సందర్భంగా కృష్ణా నది పరిహార ప్రాంతంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కృష్ణా నదిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు నాటు పడవలు, మర బోట్లు, నడప రాదని, ఆంక్షలూ నిషేధించారు. ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి వేలామంది భక్తులు నాటూ పడవలను ఆశ్రయించి కృష్ణా నదిపై ప్రయాణం సాగించేవారు. 2007 జనవరి 18న జరిగిన పడవ ప్రమాదంలో 61 మంది భక్తులు కృష్ణానది నీటి మునిగి ప్రమాదం బారిన పడ్డారు. ఈ సంఘటన దృష్టిలో ఉంచుకొని పోలీసులు కృష్ణానది పడవ ప్రయాణం నిషేధించారు. ఈనెల 17న స్వామివారి రథోత్సవం సందర్భంగా కృష్ణా నదిపై పడవలను నడపకుండా నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ముచ్చుమర్రి ఎస్ ఐ శరత్ కుమార్ రెడ్డి, పగి డ్యాల తాసిల్దార్ శివరాముడు, రెవెన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది, ఏర్పాటు చేశారు. సింగోటం జాతర దృష్టిలో పెట్టుకొని నంది కొట్కూరు ఆర్టీసీ డిపో నుంచి రెండు బస్సులను జాతరకు నడపడం జరుగుతుందని తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 18, జనవరి 2025

కబ్జాకు గురైన చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -ఆలూరు: మండల కేంద్రంలోని 748సర్వే నెంబర్ 155.75 ఎకరాలకు పైగా చెరువు ఉంది. ఇది అక్రమణదారుల నుండి చెరువును కాపాడేందుకు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చెరువు ప్రాంతంలో పర్యటించి, చెరువు పరిస్థితిని సమీక్షించారు. కొన్ని పత్రికలులో వార్తలు రావడంతో శుక్రవారం వైసీపీ ఎమ్మెల్యే విరుపాక్షి చెరువు ప్రాంతంలో పర్యటించారు. తమ చెరువు కబ్జాకు గురైందని, ఇక్కడ భవనాలు, ప్లాట్లు వెలుస్తున్నాయని అక్కడ నివసిస్తున్న కాలనీవాసులు, ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువు అన్న విషయం తెలియక స్థలాలు కొనుగోలు చేసి ఇల్లు కట్టు కున్న సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు వారు తీవ్రంగా నష్ట పోతారన్నారు. ఈ చెరువుకు అనుకొని ఏర్పడిన కాలనీలు వర్షా కాలంలో జలమయమై పోతాయని, ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని వివరించారు.

చెరువు, ప్రభుత్వ భూమి అక్రమణాల కబ్జాలపై ఫిర్యాదులు, కథనాలు వచ్చినప్పుడు, లేదా ఉన్నంత స్థాయి ఒత్తిళ్లు వచ్చినప్పుడు మాత్రమే, రెవెన్యూ, ఇరిగేషన్ యంత్రాంగం కదిలి తూతూ మంత్రంగా పర్యవేక్షణ చేపట్టడం మంచిది కాదని, వాటిని పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉందని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు ఈ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని, కేసులు నమోదు చేయాలని డిమాండు చేశారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా యాక్షన్ ప్లాన్ : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి స్వచ్ఛ దివస్, హౌసింగ్,రెవెన్యూ సదస్సులు, పిజిఆర్ఎస్, ఉపాధి హామీ తదితర అంశా లపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ మూడవ శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కడప జిల్లా మైదుకూరులో ప్రారంభిస్తున్నా రన్నారు. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల ఒక థీమ్ తో మూడవ శనివారం పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుం దన్నారు. జనవరి మాసంలో న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ట్ అన్న థీమ్ తో స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో బస్ స్టాప్‌లు, మార్కెట్ యార్డ్‌లు, చెత్త ఎక్కువగా ఉన్న ప్రదేశాలు, డ్రెయిన్స్‌ను శుభ్రం చేయడం, పబ్లిక్ టాయిలెట్స్‌ను శానిటైజ్ చేయడం, పిచ్చి మొక్కలను తీసి వేయడం వంటి శుభ్రపరిచే కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఉపాధి హామీ పనులకు సంబంధించి కూలీలకు పనులు కల్పించడం లో అలసత్వం ఉండకూడదన్నారు.. మంత్రాలయం, గూడూరు, గోనెగండ్ల, కోసిగి మండలాలలో కూలీలు వలసలకు వెళుతున్నారనే వ్యతిరేక కథనాలు పత్రికల్లో వస్తున్నాయన్నారు. వలసలను వెళ్లవద్దని, ఉపాధి పనులను కల్పిస్తామని భరోసా కల్పించాలని, గ్రామాల్లో ఈ విధమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పీజిఆర్ఎస్ కి సంబంధించి రీసర్వే జరిగిన గ్రామ సభలో వచ్చిన అర్జీలలో కేవలం 60 శాతం అర్జీలు మాత్రమే పరిష్కరమయ్యాయని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పెద్ద కడుబూరు మండలంలో ఎక్కువ అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, మండల సర్వేయర్ మెటర్నిటీ లీవ్ లో ఉన్నపుడు ఆ స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎందుకు చేయలేదని కలెక్టర్ ఏడి సర్వే , పెద్ద కడుబూరు తహసిల్దార్ లను ప్రశ్నించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, హౌసింగ్ పీడీ చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇంటి స్థలాలకు గ్రీన్ సిగ్నల్

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్: సీపీఐ పోరాటానికి స్పందించి పేదల ఇంటి స్థలాలు ఇవ్వడానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయమని సీపీఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల అమలుకై సీపీఐ నాయకత్వంలో పేద ప్రజల పక్షాన నిరంతరం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. గత మూడు నెలల నుండి ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాలు 2 సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఐ ఆధ్వర్యంలో వివిధ రూపాలలో పోరాటాలు నిర్వహించడం వల్ల కూటమి ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని నేడు క్యాబినెట్ సమావేశంలో పేద ప్రజల ఇళ్ల స్థలాలక ఇవ్వాలని ఆమోదం తెలపడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు.

రూ.8 లక్షలతో ముఖ ద్వారం ఏర్పాటు

విశాలాంధ్ర - తుగ్గలి: మండల పరిధిలోని నల్లగుండ్ల గ్రామంలో రూ.8 లక్షలతో నూతనంగా గ్రామ ముఖద్వారంను ఒక్కరే నిర్మించినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన గొర్ల గిడ్డయ్య కుమారుడు కూసినేని శేఖర్ రూ.8 లక్షలతో గ్రామ ముఖ ద్వారం నిర్మించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ఆరాధ్య దైవమైన హజరత్ సయ్యద్ మునీర్ బాష ఉరుసు సందర్భంగా ఈ నెల 19వ తేదీ ఆదివారం పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ గ్రామ ముఖ ద్వారాన్ని ప్రారంభిస్తున్నట్లు స్థానిక టీడీపీ నాయకుడు కూశినేని రవి తెలిపారు. కుశినేని శేఖర్ మాట్లాడుతూ తమ గ్రామం లోకి ప్రవేశించే సమయంలో తమ గ్రామ ప్రజల ఆరాధ్య దైవం మునుస్వామి స్వామిని దర్శించుకోవాలనే మునుస్వామి పేరుమీద గ్రామ ముఖద్వారాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. మునిస్వామి స్వామి ఆశీస్సులతో మరింత గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - తుగ్గలి: మండల పరిధిలోని జొన్నగిరి గ్రామానికి చెందిన సంగాల ఆనందమ్మకు రూ.30,700, రాంపల్లి గ్రామం చెందిన సుభాష్ చంద్రబోస్‌కు రూ.30,200లు ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆర్థిక సహాయాన్ని అందించేందుకు చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

దేవర ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం

విశాలాంధ్ర - తుగ్గలి: మండల పరిధిలోని పగిడిరాయి గ్రామంలో ఈ నెల 21, 22 తేదీలలో జరుగుతున్న గ్రామ దేవతల దేవర ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవిని మాజీ జడ్పీటీసీ జగన్నాథ్ రెడ్డి, గ్రామ పంచాయతీ సర్పంచ్ గౌరవ సలహాదారుడు హనుమంతు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో ఐదేళ్ల తర్వాత జరుగుతున్న గ్రామ దేవర ఉత్సవాలకు హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. వైసీపీ కార్యకర్తలు ఎ.రంగనాయకులు, కె.సురేష్ పాల్గొన్నారు.

సీజనల్ హాస్టళ్లను నిర్లక్ష్యం చేస్తే చర్యలే..

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: రాష్ట్ర ప్రభుత్వం కాలాను గుణంగా సీజనల్ హాస్టల్ ప్రవేశ పెట్టిందని, హాస్టల్ నిర్వాహకులు విద్యార్థుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా సర్వ శిక్ష అభియాన్ ఏసీపీ శ్రీనివాసులు హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని కోయిలకొండ గ్రామంలో ఉన్న రెండు సీజనల్ హాస్టల్లో భోజనాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వలసకు వెళ్లేవారు పిల్లలను వలసకు తీసుకెళ్లకుండా వారి చదువులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం సీజనల్ హాస్టల్‌లో ఏర్పాటు చేసిందన్నారు. పాఠశాల ఉన్నప్పుడు ఉదయం, రాత్రికి భోజనం ఉంటుందన్నారు. ప్రభుత్వ సెలవులు దినములలో మూడు పూటలా భోజనం వసతి కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడతాం ఇందులో నిర్వాహకులు ఏదైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పని ఆయన హెచ్చరించారు. విద్యార్థులకు ఉదయం రాత్రి వేళల్లో స్టడీ అవర్స్ నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న చక్కటి అవకాశాన్నివిద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలని ఆయన కోరారు. ఎస్ఎస్ఏ పాఠశాల సమన్వయకర్త సురేష్ రాజు హాస్టల్ నిర్వాహకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కుట్రతోనే దుష్ప్రచారం

విశాలాంధ్ర - పెద్ద కడబూరు : రాజకీయ కుట్రతోనే తనపై దుష్ప్రచారం చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని బసలదొడ్డి గ్రామానికి చెందిన రేషన్ షాపు నెంబర్ 13 డీలర్ కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను 20 ఏళ్ల నుంచి రేషన్ డీలర్‌గా పని చేస్తున్నానని తెలిపారు. కార్డు లబ్ధిదారులకు ఏనాడు ఎలాంటి ఇబ్బందులు కలుగజేయలేదన్నారు. చాలా ఏళ్లుగా గ్రామ ప్రజలకు సేవ చేస్తున్నానని, ఇదంతా రాజకీయ కుట్రతోనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు.

నాల్గో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కోడుమూరు: ఈ నెల 30,31వ తేదీల నందు విజయవాడలో జరిగే ఏపీ ఆటో డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.ఈశ్వర్ కార్మికులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం.మధు అధ్యక్షతన ఏపీ ఆటో డ్రైవర్స్-వర్కర్స్ యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో ఎ.ఈశ్వర్ మాట్లాడుతూ ఆటోలు నడుపుతూ జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్స్ జీవనం రోజురోజుకు దుర్భరమవుతున్నదన్నారు. ప్రమాదాలు జరిగితే కార్మికులను జైలుకు పంపి, లైసెన్సును రద్దు చేయాలనే దుర్మార్గమైన చట్టాలను ప్రభుత్వాలు తీసుకురావడం చాలా అనైతికమన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి మద్దూరు చిన్నరాముడు, ఆటో యూనియన్ కార్మికులు ఓబులేసు, చిన్న, వీరేంద్ర, నాగరాజు, బాష, మద్దిలేటి పాల్గొన్నారు.

కుష్ఠ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర -కోసిగి : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం డాక్టర్ సి.రజిత, సీహెచ్ఓ వి.ఈశ్వరమ్మల ఆధ్వర్యంలో కుష్ఠ వ్యాధిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ చర్మంపై స్పర్శలేని రాగి రంగు గల మచ్చలు, చర్మము పొడిగా వుండటం, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలి పోవడం, కనురెప్పలు మూతపడక పోవడం, చర్మం ఉబ్బెత్తుగా బత్తాయి తొక్క లాగా వుండటం, చెవులపై బొడిపెలు రావటం. చేతుల నుండి వస్తువులు జారిపోవడం వంటివి కుష్టు వ్యాధి లక్షణాలని తెలిపారు. ఈ లక్షణాలు ఉన్న వారికి ఎండీటీ మందులు ఉచితంగా లభిస్తాయని వారు అన్నారు. సదస్సులో ఎమ్పీహెచ్ఈవోలు శ్రీనివాసులు, ఎల్లప్ప, సూపర్వైజర్లు రాముడు, పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: ఫిబ్రవరి 6, 7, 8, 9 తేదీలలో శ్రీకాకుళంలో జరిగే ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కారు మంచి, జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్, సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక చదువుల రామయ్య భవనం ఆవరణంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఎన్నికల ముందు కూటమి నాయకులు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. శ్రీకాకుళంలో జరిగే రాష్ట్ర మహాసభలలో నిరుద్యోగ యువతీ, యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధం అవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి ఉపేంద్ర, సిద్దు, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

తప్పి పోయిన పిల్లల కేసులపై సమీక్ష

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: న్యాయ సేవా సదన్ నందు తప్పి పోయిన, గుర్తించబడని పిల్లల కేసులపై జిల్లాస్థాయి అధికారుల మానిటరింగ్ మీటింగ్ నిర్వహించారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీల వెంకట శేషాద్రి శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలను గుర్తించి స్కూల్లో చేర్పించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ జుబేదా బేగం, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారదా, అసిస్టెంట్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ రేవతి జ్యోత్స్న, మహిళ పోలీస్ ఆఫీసర్ మద్దిలేట్, డీసీఆర్ హేడ్ కానిస్టేబుల్ శేషులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-పత్తికొండ: సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.3.80 లక్షల విలువ చేసే చెక్కులను స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరమని, వివిధ రకాల అనారోగ్యాలకు గురై వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్న బాధితులకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ఎనిమిదో రోజు దేహధారుడ్య పరీక్షలు

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు: పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి జిల్లాకు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏపీఎస్పీ రెండో బెటాలియన్‌లో 8వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ దేహదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ దగ్గరుండి పర్యవేక్షించారు. శుక్రవారం 600 మంది అభ్యర్థులను పిలిచారు. 323 మంది అభ్యర్థులు బయోమెట్రిక్‌కు హజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. జిల్లా ఎస్పీతో పాటు హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు పాల్గొన్నారు.

ఎడమ కాలువను పొడిగించి, పనులను పూర్తి చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర-పత్తికొండ: హంద్రీనీవా ప్రధాన కాలువ కింద ఉన్న ఎడమ కాలువను పొడిగించి, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి, పంట పొలాలకు సాగునీరు అందించాలని సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బి.సురేంద్ర కుమార్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ, ఏపీ రైతు సంఘం ప్రతినిధి బృందం తహశీల్దార్ ఎంఎ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంద్రీనీవా ప్రధాన కాలువ కింద ఉండే ఎడమ కాలువను పొడిగించి, పనులను పూర్తి చేసినట్లయితే మండలంలోని చిన్నహుల్తి, దేవనబండ, నలకదొడ్డి, జూటూరు, అటికెల గుండు గ్రామాలతో పాటు, ఆస్పరి మండలం బిల్లేకల్, వెంగళాయ దొడ్డి గ్రామాల చెరువులకు, పంట పొలాలకు సాగునీరు అందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం జిల్లాలోని 106 చెరువులకు నీళ్లు నింపి, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, ఏపీ రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సిద్దు, పెద్ద ముని, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు నెట్టికంటయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్, నాయకులు కాశి, నాగిరెడ్డి, హనుమంతు పాల్గొన్నారు.

అయ్యో పాపం... ఘోర రోడ్డు ప్రమాదం

ముగ్గురు చేనేత కార్మికులు మృతి

ఐచర్, కారు వాహనాలు ఢీ..

మాదుగుండు సోమశేఖర్ | బండ శ్రీనివాసులు | సాయే శ్రీనివాసులు

విశాలాంధ్ర - కోడుమూరు: కర్నూలు-కోడుమూరు రహదారిలోని ప్యాలకుర్తి గ్రామ స్టేజి సమీపంలో ఎదురెదురుగా వస్తున్న ఐచర్ వాహనము, కారు ఢీకొని జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో చేనేత సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు చేనేత కార్మికులు మృతి చెందిన హృదయ విధారకరమైన, విషాదకరమైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు.. కోడుమూరు పట్టణానికి చెందిన మాదుగుండు సోమశేఖర్ (55), బండ శ్రీనివాసులు (48), సాయె శ్రీనివాసులు (32) అనే ముగ్గురు వ్యక్తులు సోమశేఖర్‌కు చెందిన ఏపీ 21 బీఎఫ్ 2212 హుండాయ్-ఐ-10 కారులో శుక్రవారం ఉదయం సోమశేఖర్ ఆరోగ్య వైద్య పరీక్షల నిమిత్తం కర్నూలులోని హాస్పిటల్‌కు వెళ్లారు. హాస్పిటల్‌లో వైద్య పరీక్షల అనంతరం బ్యాంకు పనులు ముగించుకొని కోడుమూరుకు తిరుగు ప్రయాణం అయ్యారు. మార్గమధ్యంలో కోడుమూరుకు సమీపంలోని ప్యాలకుర్తి స్టేజీ దాటి కొద్దీ దూరంలో కారు ముందు వెళుతున్న ఆర్టీసీ బస్సును దాటి వెళ్లేందుకు ప్రయత్నించగా, అటువైపు నుంచి కర్నూలు వైపుకు ఎదురుగా వస్తున్న ఐచర్ వాహనం, కారు ఢీకొని రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో కారు నడుపుతున్న బండా శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందగా, సోమశేఖర్, శ్రీనివాసులు ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో కింద పడ్డారు. ఐచర్ వాహనం, కారు ప్రమాదంలో నుజ్జునుజ్జు అయ్యాయి. రోడ్డు ప్రమాదం జరిగిన సమాచారాన్ని అందుకున్న కోడుమూరు ఎస్సై ఏపీ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి, కారు ముందు భాగంలో ఇరుక్కు పోయిన వారిని బయటకు తీసేందుకు స్థానికులతో సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి

అపస్మారక స్థితిలో పడిపోయి ఉన్న క్షతగాత్రులు సాయే శ్రీనివాసులు, మాదుగుండు సోమశేఖర్‌లను 108 వాహనంలో కోడుమూరులోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు క్షతగాత్రులకు నిర్వహించిన వైద్య పరీక్షల అనంతరం ఇరువురు మృతి చెందినట్లు నిర్ధారించారు. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు చేనేత కార్మికులు మృతి చెందారన్న విషయాన్ని తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, స్నేహితులు, బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని బోరున విలపించారు. ప్రమాద స్థలం నుంచి క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన అనంతరం పట్టణంలోని చేనేత కార్మికులంతా పెద్దఎత్తున స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలివచ్చారు. ఇదిలా ఉండగా చేనేత గద్వాల పట్టు చీరల మాస్టర్ వీవర్‌గా, గ్రామ పంచాయితీ 16 వార్డు సభ్యుడుగా ఉంటూ వ్యాపారం సాగిస్తూ జీవిస్తున్న మృతుడు ఎం.సోమశేఖర్‌కు భార్య జయలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు సంతానం. చేనేత కార్మికుడిగా జీవనం సాగిస్తున్న సాయె శ్రీనివాసులుకు భార్య రాణితో పాటు ఇద్దరు కుమార్తెలు, ఏడాది వయసున్న కుమారుడు సంతానం. చేనేత వృత్తిపై జీవిస్తున్న బండ శ్రీనివాసులుకు భార్య శ్రీ లలితతో పాటు ఇద్దరు కుమారులు సంతానం. ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు వ్యక్తులకు నేడు కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శనివారం పోస్టుమార్టం నిర్వహిస్తారు. రోడ్డు ప్రమాదంపై సీఐ ఎండీ తబ్రేజ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భౌతిక కాయాలను సందర్శించిన పలువురు నాయకులు: కాగా కర్నూలు-కోడుమూరు రహదారిలోని పాలకుర్తి స్టేజి సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన విషయం తెలుసు కున్న కుడా మాజీ చైర్మన్, వైసీపీ నియోజకవర్గ ఇంచార్జీ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కోడుమూరు జడ్పిటిసి బి.రఘునాథరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సీబీ లత, గ్రామ సర్పంచ్ భాగ్యరత్న, మండల సీపీఐ కార్యదర్శి రాజు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుగుడే మాధవస్వామిలు ప్రభుత్వాసుపత్రికి చేరుకొని మృతుల భౌతిక కాయాలను సందర్శించి, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గోనెగండ్ల: కర్నూలు సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతూ బోయ రమేష్ (31) మృతి చెందాడు. పోలీసులు అందించిన సమాచారం మేరకు గోనెగండ్ల గ్రామానికి చెందిన బోయ రమేష్, డ్రైవర్‌గా పని చేసుకొని, జీవనం సాగించే వాడు, బోయ రమేష్‌కు భార్య పిల్లలు కలరు. సంక్రాంతి పండగ రోజు బోయ రమేష్ ఇంటికి నడుచుకుంటూ వెళ్లు దారిలో స్టేట్ బ్యాంక్ దగ్గర, అదే సమయంలో హెచ్ కైరవాడి గ్రామానికి చెందిన ఉప్పరి అశోక్ (26) అశోక్ తన మోటార్ సైకిల్‌ను, అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి బోయ రమేష్‌ను గుద్దగా, రమేష్ ఎగిరి రోడ్డు మీద పడి తలకు బలమైన రక్త గాయం అయింది. వెంటేనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి కి వైద్యం కోసం బోయ రమేష్ కు తరిలించారు. బోయ రమేష్ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

రాయలసీమ అభివృద్ధి కొరకు కేంద్రంపై వత్తిడి చేస్తాం : మాజీ ఎంపీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: రాయలసీమలో పెండింగ్‌లో ఉన్నప్రాజెక్టులు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తమవంతు ప్రయత్నం చేస్తే, తాము కేంద్రంలో బీజేపీపై వత్తిడి తీసుకొచ్చి నిధులు మంజూరు చేయిస్తామని బీజేపీ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శుక్రవారం తన స్వగృహంలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా వెనుకబడలేదని అభివృద్ధిలో ఉందన్నారు. వారు రాష్ట్ర విభజన కోరడం దారుణమని, విభజన అడిగితే రాయలసీమ వాసులు అడగాలి కాని తెలంగాణా వారుకాదన్నారు. రాష్ట్ర విభజనను అడ్డుకొని సమైక్యాంధ్ర ఉద్యమం నడిపింది రాయలసీమ ఐక్య హక్కుల వేధిక అన్నారు. విభజన జరగకుండా కొన్నిసంవత్సరాలు అపగలిగాముకి పూర్తిగా ఆపలేక పోయామన్నారు. విభజన జరిగిన తరువాత విభజన ఏపీకి రావలసిన ఆస్తులు, భవనాలపై తెలంగాణా ప్రభుత్వం ముందుకు రావాలన్నారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గుండ్రేవుల, వేధవతి ,ఆర్డీఎస్ ప్రాజెక్టుల నిర్మాణంకు కృషి చేయాలన్నారు. వివాదంగా ఉన్న ప్రాజెక్టులను తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూర్చుని చర్చిస్తే పరిష్కారం అవుతాయన్నారు. అవసరమైతే నిధుల కోసం తాము కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంపై వత్తిడితీసుకు వస్తామన్నారు. దావుస్‌లో జరిగే సమావేశం ద్వారా రాష్ట్రంకు మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ నాయకత్వంలో పరిశ్రమల శాఖా మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పరిశ్రమలు పెద్దఎత్తున వస్తున్నాయన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌కు ప్రధాని మోడీతో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. టీజీ భరత్ సారధ్యంలో కర్నూలుకు పారిశ్రామిక కేంద్రంగా మారుతుందన్నారు. సిద్దేశ్వర్యంలో కేంద్ర ఐకాన్ బ్రిడ్జి కాకుండా ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం చేయాలని కేంద్ర జల వనరుల శాఖ మంత్రి నితిన్ గట్కాని కోరవడం జరిగిందన్నారు. గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం సీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు పేరుతో కోట్ల రూపాయలు వృదా చేసిందన్నారు. ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతి లేదన్నారు. ఈ ప్రాజెక్టు కోసం సలహా ఇచ్చిన వారిని ప్రాజెక్టు నిర్మాణంచేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయని విమర్శించారు. దేవాలయాలపై దాడులు పెరిగిపోయాయని దాడుల నియంత్రణకు ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.ఇప్పటి వరకు జరిగిన దాడులపై విచారణ చేయించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యులపై దాడులు పెరిగి పోతున్నాయన్నారు. డోన్‌లో మున్సిపల్ వైస్‌చైర్మెన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దాడులకు పాల్పడిన వారిని రెండుల్లోగా అరెస్టు చేయాలన్నారు. ఆర్య వైశ్యులపై దాడులుచేస్తే సహించేది లేదన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తామని వైసీపీ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని, చంద్రబాబు నాయుడు కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు చేయడానికి ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని ఆప్రక్రియ ప్రారంభం అయిందని త్వరలోనే బెంచివస్తుందన్నారు. గోదావరి జలాలను క్రిష్ణా నదిలో అనుసంధానం చేయాలని చంద్రబాబునాయుడు భగీరథ ప్రయత్నంచేస్తున్నారన్నారు. పోలవరం పూర్తయితే రాయలసీమకు పూర్తిజలాలు వస్తాయన్నారు. రాయల సీమకు క్రిష్ణా బోర్డు కాదు క్రిష్ణాజలాలు మిగులు జలాలు కావాలన్నారు. ఏడు నెలల కూటమి పాలనలో రాష్ట్రం ప్రశాంతంగా ఉందని చంద్రబాబునాయుడు సారధ్యంలో అభివృద్ధి దిశగా పయని స్తుందన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు సారధ్యంలో అటు జనసేనా నేత పవన్‌కళ్యాణ, ఇటు బీజేపీలు కలసి ప్రజలకు సుభిక్షమైన పాలన అందిస్తున్నాయన్నారు.

కబ్జాకు గురైన చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర –ఆలూరు: మండల కేంద్రంలోని 748సర్వే నెంబర్ 155.75 ఎకరాలకు పైగా చెరువు ఉంది. ఇది అక్రమణదారుల నుండి చెరువును కాపాడేందుకు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చెరువు ప్రాంతంలో పర్యటించి, చెరువు పరిస్థితిని సమీక్షించారు. కొన్ని పత్రికలులో వార్తలు రావడంతో శుక్రవారం వైసీపీ ఎమ్మెల్యే విరుపాక్షి చెరువు ప్రాంతంలో పర్యటించారు. తమ చెరువు కబ్జాకు గురైందని, ఇక్కడ భవనాలు, ప్లాట్లు వెలుస్తున్నాయని అక్కడ నివసిస్తున్న కాలనీవాసులు, ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువు అన్న విషయం తెలియక స్థలాలు కొనుగోలు చేసి ఇల్లు కట్టు కున్న సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు వారు తీవ్రంగా నష్ట పోతారన్నారు. ఈ చెరువుకు అనుకొని ఏర్పడిన కాలనీలు వర్షా కాలంలో జలమయమై పోతాయని, ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని వివరించారు. చెరువు, ప్రభుత్వ భూమి అక్రమణాల కబ్జాలపై ఫిర్యాదులు, కథనాలు వచ్చినప్పుడు, లేదా ఉన్నంత స్థాయి ఒత్తిళ్లు వచ్చినప్పుడు మాత్రమే, రెవెన్యూ, ఇరిగేషన్ యంత్రాంగం కదిలి తూతూ మంత్రంగా పర్యవేక్షణ చేపట్టడం మంచిది కాదని, వాటిని పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉందని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు ఈ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని, కేసులు నమోదు చేయాలని డిమాండు చేశారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా యాక్షన్ ప్లాన్ : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర –స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి స్వచ్ఛ దివస్, హౌసింగ్,రెవెన్యూ సదస్సులు, పిజిఆర్ఎస్, ఉపాధి హామీ తదితర అంశా లపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ మూడవ శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కడప జిల్లా మైదుకూరులో ప్రారంభిస్తున్నా రన్నారు. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల ఒక థీమ్ తో మూడవ శనివారం పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుం దన్నారు. జనవరి మాసంలో న్యూ ఇయర్ – క్లీన్ స్టార్ట్ అన్న థీమ్ తో స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో బస్ స్టాప్‌లు, మార్కెట్ యార్డ్‌లు, చెత్త ఎక్కువగా ఉన్న ప్రదేశాలు, డ్రెయిన్స్‌ను శుభ్రం చేయడం, పబ్లిక్ టాయిలెట్స్‌ను శానిటైజ్ చేయడం, పిచ్చి మొక్కలను తీసి వేయడం వంటి శుభ్రపరిచే కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఉపాధి హామీ పనులకు సంబంధించి కూలీలకు పనులు కల్పించడం లో అలసత్వం ఉండకూడదన్నారు.. మంత్రాలయం, గూడూరు, గోనెగండ్ల, కోసిగి మండలాలలో కూలీలు వలసలకు వెళుతున్నారనే వ్యతిరేక కథనాలు పత్రికల్లో వస్తున్నాయన్నారు. వలసలను వెళ్లవద్దని, ఉపాధి పనులను కల్పిస్తామని భరోసా కల్పించాలని, గ్రామాల్లో ఈ విధమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ కి సంబంధించి రీసర్వే జరిగిన గ్రామ సభలో వచ్చిన అర్జీలలో కేవలం 60 శాతం అర్జీలు మాత్రమే పరిష్కరమయ్యాయని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పెద్ద కడుబూరు మండలంలో ఎక్కువ అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, మండల సర్వేయర్ మెటర్నిటీ లీవ్ లో ఉన్నపుడు ఆ స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎందుకు చేయలేదని కలెక్టర్ ఏడి సర్వే , పెద్ద కడుబూరు తహసిల్దార్ లను ప్రశ్నించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, హౌసింగ్ పీడీ చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్పీడీవో ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర – పెద్దకడబూరు: మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీడీఓ జయ రాముడు ఆధ్వర్యంలో బస్టాండ్ నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు డ్రైనేజీలలో పేరుకుపోయిన పూడికను, ముల్ల కంపల తొలగించే కార్యక్రమం చేపట్టినట్లు వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వీధిలో డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడికను తీయించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఏయే కాలనీలోనైనా పూడికతీత పనులు మిగిలి వుంటే తమ దృష్టికి తీసుకోరావాలని కోరారు. గ్రామాభివృద్ధే తమ లక్ష్యమని, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ ఉపసర్పంచ్ విజేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సంవిధాన్ పాదయాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర – జిల్లా పరిషత్ కర్నూలు: జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు పి.మురళి కృష్ణ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లాస్థాయి సమీక్ష సమావేశంలో మురళీకృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ని కేంద్రమంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అతను వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలన్నారు. ఈ నెల 22వ తేది దేశవ్యాప్త పాదయాత్రలో భాగంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టబోయే పాదయాత్రలో కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని బాష, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలి

విశాలాంధ్ర – ఎమ్మిగనూరు టౌన్ : క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని, క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర సందర్భంగా వివిధ క్రీడ పోటీలలో భాగంగానే షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఏర్పాటు చేశారు. గురువారం పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి షటిల్ ఆడుతూ పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా క్రీడలపై మరింత మందికి మక్కువ పెరుగుతుందన్నారు. ఇండోర్ స్టేడియంను అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తామని, క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలు మరింత కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షటిల్ బ్యాడ్మింటన్ ఆర్గనైజర్లు, టీడీపీ నాయకులు, పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పల్లకి చతుర్థ వార్షికోత్సవంలో ఎన్ఎండీ ఫిరోజ్

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : నంద్యాల గాంధీ చౌక్ నందు పెద్ద పోస్ట్ ఆఫీస్ ఎదురుగా శ్రీ కాళికాంబ చంద్ర శేఖర స్వామి దేవస్థానం నందు పల్లకి నిర్వాహకుడు, సేవకుడు అంబరీష్, వారి మిత్రబృందం నిర్వహణలో ఏర్పాటుచేసిన పల్లకి చతుర్థ వార్షికోత్సవ కార్యక్రమానికి టీడీపీ నాయకులు, వాసవి సేవాదళ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్త ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు ఎన్ఎండీ ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం ఈవో, సేవకులు మేళ తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అర్చకుల వేద మంత్రాలతో పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. అరవేటి వాసు, విజయ్, ఉపేంద్ర, రమేష్, కామిని మల్లిఖర్జున, పల్లె సుబ్బయ్య, ఇసుక చాంద్ , సుధాకర్ పాల్గొన్నారు.

లక్నోలో ఓపెన్ వైల్డ్ కార్డు తైక్వాండో ఎంట్రీ సెలక్షన్ పోటీలు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హల్ద్వానిలో జనవరి 28 నుండి ఫిబ్రవరి 8వ తేదీ వరకు 38వ జాతీయ క్రీడలు నిర్వహిస్తున్నారని అందులో భాగంగా తైక్వాండో పోటీలు ఫిబ్రవరి 4 నుండి 8 వరకు నిర్వహిస్తారని ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి ఎల్.టి. చంద్ర మౌళి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు మరలా ఓపెన్ వైల్డ్ కార్డు ఎంట్రీ సెలక్షన్స్ చేపడు తున్నారని, ఈ ఓపెన్ సెలక్షన్స్ ఈ నెల 20 నుండి జనవరి 21 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో నగరంలో కేడి సింగ్ బాబు స్టేడియం నందు నిర్వహిస్తున్నారన్నారు. ఈ ఓపెన్ వైల్డ్ కార్డు తైక్వాండో పోటీలకు అర్హతలు ఉండాలన్నారు. 17 ఏళ్ళు పైబడిన సీనియర్ పురుషులు, మహిళలు తైక్వాండో ప్లేయర్స్ అర్హులన్నారు. ఫస్ట్ డాన్ బ్లాక్ బెల్ట్ అంతకంటే ఎక్కువ ఉన్నా బ్లాక్ బెల్ట్ సర్టిఫికేట్ అర్హులని, కుకీవన్ సర్టిఫికేట్ తప్పకుండా ఉండాలన్నారు. ఈ ఓపెన్ ట్రైల్స్ నందు సెలెక్ట్ అయిన తైక్వాండో క్రీడాకారులు ఉత్తరాఖండ్లో జరగబోవు 38వ జాతీయ క్రీడల యందు నేరుగా పాల్గొంటారని చంద్రమౌళి వివరించారు. ఈ ఓపెన్ సెలక్షన్స్ వైల్డ్ కార్డు ఎంట్రీలు తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 20వ తారీకు నుండి 21వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో నగరంలోని కేడీ సింగ్ బాబు స్టేడియం నందు నిర్వహించబడునని ఆసక్తి గల తైక్వాండో క్రీడాకారులు పాల్గొనాలన్నారు.

సబ్ రిజిస్టర్ సస్పెన్షన్ అన్యాయం

విశాలాంధ్ర – శిరివెళ్ల : సబ్ రిజిస్టర్ అబ్దుల్ సత్తార్ గారిని సస్పెండ్ చేయడం అన్యాయమని జనసేన పార్టీ నాయకులు భాషా పేర్కొంటున్నారు. ఆన్లైన్లో అన్ని రికార్డులు సక్రమంగా ఉంటేనే రిజిస్టర్ జరుగుతున్నప్పుడు సస్పెండ్ వ్యవహారం ఎందుకు జరిగిందని ముస్లిం మైనారిటీ మండల జనసేన పార్టీ నాయకులు ఇస్రాయి చాంద్ బాషా ప్రశ్నించారు. ఆఫ్ లైన్ లో ఉండి ఆన్లైన్లో రికార్డులు సక్రమంగా లేకపోతే సాంకేతిక పరిజ్ఞానం గల రిజిస్ట్రేషన్ శాఖ కంప్యూటర్ క్రయవిక్రయదారుల వివరాలు ప్రాపర్టీ వివరాలు సరిగా లేనప్పుడు ఆటోమేటిక్ గా రిజిస్టర్ కాదన్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తించాలని పెసరాయ్ చాంద్ బాష సూచించారు. రిజిస్టర్ చేయాల్సిన ప్రాపర్టీ క్రయవిక్రయ సమయంలో కోర్టు తకరారులు ఉన్నప్పుడు రెవెన్యూ రికార్డుల్లోనే రెడ్ మార్క్ ఉంటుందని, రిజిస్ట్రేషన్ శాఖలో సైతం కోర్టు పరిధిలో ఉందని సర్వేనెంబర్ సూచిస్తుందని అన్నారు. రెవెన్యూ రికార్డులు, ఇతర ప్రాపర్టీలకు సంబంధించిన స్థలాలు పొలాలు, భవనాలకు కోర్టు పరిధిలో తాత్కాలిక స్టే లేదా పెర్మనెంట్ ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పుడు సంబంధిత వ్యక్తులు రెవెన్యూ శాఖ ద్వారా కోర్టు తీర్పులను తెలియజేసి ఆన్లైన్లో సివిల్ తకరారుగా రికార్డులు చూపించడం సహజమని అన్నారు. కోర్టు తీర్పులను ఇళ్లల్లో బీరువాలలో పెట్టుకొని రెవెన్యూ అధికారులకు తెలియపరచకుండా సమస్యను వివరించకుండా ఉంటే ఎవరిది తప్పు అని చాంద్ భాష ప్రశ్నించారు. ఆన్లైన్ రికార్డుల ఆధారంగా రిజిస్టర్ చేసిన అబ్దుల్ సత్తార్ గారిది ఎలా తప్పు అవుతుందని అన్నారు. సస్పెండ్ చేసిన అధికారులు పూర్వాపరాలను పరిశీలించి వెంటనే అబ్దుల్ సత్తార్‌ని విధులలోకి తీసుకోవాలని పెసరాయ్ చాంద్ భాష తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాంధ్ర – గోనెగండ్ల: కర్నూలు సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతూ బోయ రమేష్ (31) మృతి చెందాడు. పోలీసులు అందించిన సమాచారం మేరకు గోనెగండ్ల గ్రామానికి చెందిన బోయ రమేష్, డ్రైవర్‌గా పని చేసుకొని, జీవనం సాగించే వాడు, బోయ రమేష్‌కు భార్య పిల్లలు కలరు. సంక్రాంతి పండగ రోజు బోయ రమేష్ ఇంటికి నడుచుకుంటూ వెళ్తు దారిలో స్టేట్ బ్యాంక్ దగ్గర, అదే సమయంలో హెచ్ కైరవాడి గ్రామానికి చెందిన ఉప్పరి అశోక్ (26) అశోక్ తన మోటార్ సైకిల్‌ను, అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి బోయ రమేష్‌ను గుద్దగా, రమేష్ ఎగిరి రోడ్డు మీద పడి తలకు బలమైన రక్త గాయం అయింది. వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి కి వైద్యం కోసం బోయ రమేష్ కు తరలించారు. బోయ రమేష్ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

అయ్యో పాపం... ఘోర రోడ్డు ప్రమాదం

ముగ్గురు చేనేత కార్మికులు మృతి

ఐచర్, కారు వాహనాలు ఢీ..

విశాలాంధ్ర – కోడుమూరు: కర్నూలు–కోడుమూరు రహదారిలోని ప్యాలకుర్తి గ్రామ స్టేజి సమీపంలో ఎదురెదురుగా వస్తున్న ఐచర్ వాహనము, కారు ఢీకొని జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో చేనేత సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు చేనేత కార్మికులు మృతి చెందిన హృదయ విధారకరమైన, విషాద కరమైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు.. కోడుమూరు పట్టణానికి చెందిన మాదుగుండు సోమశేఖర్ (55), బండ శ్రీని వాసులు (48), సాయె శ్రీనివాసులు (32) అనే ముగ్గురు వ్యక్తులు సోమశేఖర్‌కు చెందిన ఏపీ 21 బీఎఫ్ 2212 హుండాయ్–ఐ–10 కారులో శుక్రవారం ఉదయం సోమశేఖర్ ఆరోగ్య వైద్య పరీక్షల నిమిత్తం కర్నూలులోని హాస్పిటల్‌కు వెళ్లారు. హాస్పి టల్‌లో వైద్య పరీక్షల అనంతరం బ్యాంకు పనులు ముగించుకొని కోడు మూరుకు తిరుగు ప్రయాణం అయ్యారు. మార్గమధ్యంలో కోడుమూరుకు సమీపం లోని ప్యాలకుర్తి స్టేజీ దాటి కొద్దీ దూరంలో కారు ముందు వెళుతున్న ఆర్టీసీ బస్సును దాటి వెళ్లేందుకు ప్రయత్నించగా, అటువైపు నుంచి కర్నూలు వైపుకు ఎదురుగా వస్తున్న ఐచర్ వాహనం, కారు ఢీకొని రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో కారు నడుపుతున్న బండా శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందగా, సోమశేఖర్, శ్రీనివాసులు ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో కింద పడ్డారు. ఐచర్ వాహనం, కారు ప్రమాదంలో నుజ్జునుజ్జు అయ్యాయి. రోడ్డు ప్రమాదం జరిగిన సమాచారాన్ని అందుకున్న కోడుమూరు ఎస్సై ఏపీ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి, కారు ముందు భాగంలో ఇరుక్కు పోయిన వారిని బయటకు తీసేందుకు స్థానికులతో సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో పడిపోయి ఉన్న క్షతగాత్రులు సాయే శ్రీనివాసులు, మాదుగుండు సోమశేఖర్‌లను 108 వాహనంలో కోడుమూరులోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు క్షతగాత్రులకు నిర్వహించిన వైద్య పరీక్షల అనంతరం ఇరువురు మృతి చెందినట్లు నిర్ధారించారు. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు చేనేత కార్మికులు మృతి చెందారన్న విషయాన్ని తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, స్నేహితులు, బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని బోరున విలపించారు. ప్రమాద స్థలం నుంచి క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన అనంతరం పట్టణంలోని చేనేత కార్మికులంతా పెద్దఎత్తున స్థానిక ప్రభుత్వా సుపత్రికి తరలివచ్చారు. ఇదిలా ఉండగా చేనేత గద్వాల పట్టు చీరల మాస్టర్ వీవర్‌గా, గ్రామ పంచా యితీ 16 వార్డు సభ్యుడుగా ఉంటూ వ్యాపారం సాగిస్తూ జీవిస్తున్న మృతుడు ఎం.సోమ శేఖర్‌కు భార్య జయలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు సంతానం. చేనేత కార్మికుడిగా జీవనం సాగిస్తున్న సాయె శ్రీనివాసులుకు భార్య రాణితో పాటు ఇద్దరు కుమార్తెలు, ఏడాది వయసున్న కుమారుడు సంతానం. చేనేత వృత్తిపై జీవిస్తున్న బండ శ్రీనివాసులుకు భార్య శ్రీ లలితతో పాటు ఇద్దరు కుమారులు సంతానం. ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు వ్యక్తులకు నేడు కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శనివారం పోస్టుమార్టం నిర్వహిస్తారు. రోడ్డు ప్రమాదంపై సీఐ ఎండీ తబ్రేజ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భౌతిక కాయాలను సందర్శించిన పలువురు నాయకులు: కాగా కర్నూలు–కోడుమూరు రహదారి లోని పాలకుర్తి స్టేజి సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన విషయం తెలుసు కున్న కుడా మాజీ చైర్మన్, వైసీపీ నియోజకవర్గ ఇంచార్జీ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కోడుమూరు జడ్పిటిసి బి.రఘునాథరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సీబీ లత, గ్రామ సర్పంచ్ భాగ్యరత్న, మండల సీపీఐ కార్యదర్శి రాజు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుగుడే మాధవస్వామిలు ప్రభుత్వాసుపత్రికి చేరుకొని మృతుల భౌతిక కాయాలను సందర్శించి, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టండి

విశాలాంధ్ర– చిప్పగిరి: మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ విజయ దాసరి మఠం దేవాలయం నకు సిమెంట్ రోడ్డు నిర్మించాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట రమణయ్యను కలిసి వినతి పత్రాన్ని ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల కేంద్రంలోని ప్రసిద్ధి గాంచిన శ్రీశ్రీ మంత్రాలయం రాఘవేంద్ర స్వామివారి శిష్యులు శ్రీశ్రీ విజయ దాసరి మఠం వెలసినది. ఈ మఠమునకు కార్తీక మాసం నందు నాలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. దేవాలయానికి రోడ్డు మార్గం సరిగా లేనందున భక్తులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. ఈ విషయాన్ని ఇదివరకే జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసికెళ్ళామని దయచేసి భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గ్రామంలోనినూతన గ్రంథాలయం నుండి విజయ దాసరి మఠం వరకు సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినత పత్రం ద్వారా తెలియజేశారు.

కోర్టు భవంతి కొరకు పలు భవనాలు పరిశీలన

విశాలాంధ్ర – బనగానపల్లె : కోర్టు భవంతు కొరకు పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాల యాలను బనగానపల్లె ఇంచార్జ్ సీనియర్ సివిల్ జడ్జ్ అబ్దుల్ రహిమాన్ పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న కోర్టు భవనం నిర్మించి ఎన్నో సంవత్సరాలు కావడంతో భవనం శిథిలావస్థకు చేరుకుంది. నూతన భవనం మంజూరు అవుతున్నాడంతో ప్రస్తుత కోర్టు భవనం ఖాళి చేయాలని ఉద్దేశంతో పట్టణంలోని గ్రామ సచివాలయం –3 పశువుల ఆసుపత్రి లోని పలుభవనాలను జడ్జి బనగానపల్లె ఇన్చార్జి సీనియర్ సివిల్ జడ్జి అబ్దుల్ రహిమాన్, లాయర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్జి వెంట లాయర్లు పరుశురాం రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, ఖైర్, ఖాజా హుస్సేన్, దస్తగిరి, విక్రమ్ రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులపై దాడులు సమంజసం కాదు

విశాలాంధ్ర – కోవెలకుంట్ల: డోన్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం నాయకుడు కోటికే హరికిషన్‌పై జరిగిన దాడి సమంజసం కాదని ఆయన తెలిపారు. కోవెలకుంట్ల పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘ రాజకీయ కమిటీ సభ్యుడు కర్నాటి అభిలాష్ శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డోన్ పట్టణం ఆర్యవైశ్య సంఘం నాయకుడిపై దాడి చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు. ఇలాంటి సంఘటనలు పుణరావృతం కాకూడదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఆర్యవైశ్యులు జోలికి వస్తే సహించేది లేదని. వారు ఏ స్థాయి నాయకులైన సరే వారిని రోడ్డుపైకి లాగి చర్యలు తీసుకుం టామని రెండు తెలుగు రాష్ట్ర నాయకులకు హెచ్చరించారు. ఆర్యవైశ్యులు సమాజ సేవకు ముందు ఉంటారని ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలు చేస్తూ ఉంటారని అలా అని ఆర్యవైశ్యులు బలహీనులు చూడవద్దని ఆయన అన్నారు. ఇకపై ఆర్యవైశ్యుల పై ఇలాంటి దాడులు చేసిన సహించేది లేదని రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ నాయకులకు ఆయన హెచ్చరించారు. ఆర్యవైశ్యులపై ఇలాంటి దాడులు చేస్తే సహించేది లేదన్నారు.

నంద్యాల పారా స్పోర్ట్స్ సంఘం ఆవిర్భావం

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల: ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అనుబంధంగా నంద్యాల పారా స్పోర్ట్స్ సంఘం (దివ్యాంగుల క్రీడా సంఘం) ప్రారంభించారు. అధ్యక్షులుగా డాక్టర్ గుర్రాల రవికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎంపీవి రమణయ్య, ఉపాధ్యక్షులుగా బాబా ఫక్రుద్దీన్, షేక్, సంయుక్త, కార్యదర్శిగా మధుకుమార్, కోశాధికారిగా ఆలా మధు, కార్యవర్గసభ్యులుగా వెంకటరావు, కోనేటి కళ్యాణి, వీరభరతుడులతో కార్యవర్గం ఏర్పడింది. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.పి.వి రమణయ్య మాట్లాడుతూ దివ్యాంగుల క్రీడలను ప్రోత్సహించడానికి, దివ్యాంగ క్రీడాకారులకు సహాయ సహకారాలు అందించడానికి ఈ సంఘం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన క్రీడా విధానంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో దివ్యాంగ క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, దివ్యాంగుల క్రీడాభివృద్ధికి ప్రణాళిక ప్రకటించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. నూతన కార్యవర్గానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారాస్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోనుగుంట్ల కోటేశ్వరరావు అభినందనలు తెలిపారు.

సంఘమిత్ర సేవాసమితి వార్షికోత్సవం విజయవంతం చేయండి

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల: గత 31ఏళ్లుగా నిరంతరం సమాజ శ్రేయస్సులో మొదటి వరుసలో ఉన్న సంఘమిత్ర అనేక కార్యక్రమాలు సహృదయులైన దాతల సహకారంతో దిగ్విజయంగా నిర్వహిస్తూ వస్తున్నది. 50 మంది విద్యార్థుల వసతి,భోజనం, విద్యా, వైద్యములే కాక వారి పూర్తి బాధ్యతలను చూస్తున్నది. సంఘమిత్ర సేవా సమితి, నంద్యాల 31వ వార్షికోత్సవం ఈ నెల 19వ తేది ఆదివారం సాయంత్రం శ్రీ వైఎస్ఆర్ కళ్యాణమండపం, శ్రీ ప్రథమ నంది దేవస్థాన ప్రాంతము నందు జరుగుచున్నది. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో అధ్యక్షులు కర్నాటి సుబ్బారెడ్డి, సెక్రటరీ చిలుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరూ దాతలకు, సహృదయులకూ పేరు పేరునా ఆహ్వానాలను పంపించడం జరుగుతుందని, పొరపాటున మన ఆహ్వానం ఎవరికైనా చేరనట్లయితే వారు అన్యదా భావించక ఇదే మా ఆహ్వానంగా భావించి తప్పక అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మా చిన్నారులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర సేవా సమితి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస పాండే, వెంకటేశ్వర్లు, సుందర రావు, విజయశ్రీ, వెంకటేశ్వరి, మహేశ్వరరెడ్డి, చింతలపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.